తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
23 ఏప్రిల్ 2025
పేజీలు : 08




## భూ భారతి చట్టం

# రైతులకు చుట్టం

- రైతుల పెండింగులో ఉన్న సమస్యలు త్వరతగతిన పరిష్కారం
- ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా




**నేరడిగొండ, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య హక్కులు కాపాడటానికి, రైతులకు భూమికి సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి,భూమికి సంబంధించిన రికార్డులు ఆన్లైన్ ఆఫ్ లైన్ ఉండటం కోసం ఆర్ఓఆర్ చట్టంలో దాదాపు 24 సవరణలు చేసి పారదర్శకంగా భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం తీసుకువచ్చిందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.మంగళవారం రోజున బోథ్ మండలంలోని ధన్నూర్ బి,సోనాల గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు జిల్లా అధికారులు,జాతీయ ఉత్తమ పరిపాలన అవార్డు అందుకున్న కలెక్టర్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో పరిష్కారం కానీ అనేక సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చేస్తుందని,జిల్లా లెవల్లో కూడా అప్పీల్ కు అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరికి భూదార్ కార్డులు అందిస్తామని, సాదా బైనమ సమస్యలు, అసైన్డ్ భూముల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని, గ్రామ పరిపాలన అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం మిగతా 2లో..

## పట్టుదలతో చదివి

# ఉన్నత స్థానాలకు ఎదగాలి

- మొదటి స్థానంలో ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షించదగ్గ విషయం
- విద్యార్థులకు శుభాకాంక్షలు.. జిల్లా యంత్రాంగానికి అభినందనలు
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క




**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 22(జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో మంత్రి ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను అందించడంతో పాటు కంప్యూటర్ పై అవగాహన కల్పించడానికి అన్ని పాఠశాలలకు కంప్యూటర్లను మంజూరు చేయడం జరిగిందని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా నూతన విద్య బోధనను అందించడం జరుగుతున్నదని అన్నారు. విద్యను బోధించే ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని, పిల్లల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. విద్యలో రాణించినప్పుడే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు.

# యువకుడి హత్య కేసులో ఐదుగురు అరెస్ట్

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 22 (జనం సాక్షి) :** తన బంధువుతో అక్రమ సంబంధం కోనసాగిస్తున్నాడని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి కానిస్టేబుల్ సస్పెండ్‌కు కారణమైన సాయి ప్రకాశ్ అనే యువకుడుని దారుణంగా హత్య చేసిన కానిస్టేబుల్‌తో సహా ఐదుగురిని హన్మకొండ పోలీసుల ఆధ్వర్యంలో అరెస్టు చేసినట్లు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. మంగళవారం హనుమకొండ పోలీసులు నిందితులు వినియోగించిన ఒక కారు, రెండు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఎయిర్ పిస్తోల్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో .ప్రస్తుతం ములుగు వెంటాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాషబోయిన శ్రీనివాస్, చింతగట్టు,హన్మకొండ జిల్లా, దేవిలీ సాయి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర, ఆలోత్ అరుణ్‌కుమార్ ఆలియాస్ పండు, హన్మకొండ, .సబావత్ అఖిల్ నాయక్, హన్మకొండ, రాజు, హన్మకొండ, చింతం నిర్మల, వెంటాపురం (వాజేడు), ములుగు జిల్లాకు చేందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ నెల 15వ తారీకున రాత్రి 11 గంటల నుండి ములుగు జిల్లా, వెంటాపురం(వాజేడు) ప్రాంతానికి చెందిన చిడెం సాయి ప్రకాశ్ (మృతుడు) హన్మకొండ అదృష్యమైనట్లుగా వచ్చిన ఫిర్యాదుపై హన్మకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా అదృష్యమైన యువకుడి బంధువులు ఇచ్చిన సమచారంతో పోలీసులు గతంలో




మృతుడితో మనస్పర్థలు వున్న ములుగు వెంకటాపురం కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై అనుమానం వ్యక్తం చేసుడంతో, పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని పోలీసులు నిందితుల్లో ఒకడ్కెన దేవిలీ సాయిని హన్మకొండ బస్తాండ్‌లో అదుపులో తీసుకోని విచారించగా, మిగితా నిందితులు అందరు వరంగల్ కోర్టు వెనుక భాగంలో అటోలో వున్నట్లుగా ఇచ్చిన సమాచారంతో మరో నలుగురు నిందితులను అరెస్టు చేయగా, మహిళా నిందితురాలు నిర్మలను హన్మకొండ బస్టాండ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా. ప్రధాన నిందితుడ్కెన కానిస్టేబుల్ శ్రీనివాస్ 2009 హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికై పరస్పర బదిలీల్లో నిందితుడు హన్మకొండ బదిలీ అయినాడు. మరికొద్ది రోజులకు 317 జి.ఓ ప్రకారం మరోమారు శ్రీనివాస్ ములుగు జిల్లాకు వాజేడ్ వెంకటాపురం పోలీస్ స్టేషన్ బదిలీ అయినాడు. నిందితుడు ఈ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహించే సమయంలో ఇదే ప్రాంతంలో నివసించే మరో నిందితురాలు నిర్మలతో పరిచయం ఏర్పడిరది. ఈ పరిచయం కాస్తా అక్రమ సంబంధంగా మారటంతో నిందితురాలి బంధువు వరసకు కొడుకైన మృతుడు సాయి ప్రకాశ్‌తో పాటు నిందితురాని భర్త మరియు అమె బంధువులు కానిస్టేబుల్ శ్రీనివాస్ వ్యవహరంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పోలీస్ అధికారులు కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను సస్పెండ్ చేసారు. కొద్ది కాలం అనంతరం ప్రధాన నిందితుడు శ్రీనివాస్ తిరిగి గత ఏడాది డిసెంబర్ మాసంలో విధుల్లో చేరాడు. తనపై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ కారణమైన మృతుడి సాయి ప్రకాశ్‌పై కక్ష్య పెంచుకున్నా నిందితుడు శ్రీనివాస్ తగిన సమయం కోసం ఎదురు చూసాడు. ఈ నెల 15వ తేదిన నిందితురాలు నిర్మల మిగతా 2లో..



## మే 25లోపు ఆర్‌వైవి దరఖాస్తుల

# విచారణ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల విచారణ ప్రక్రియ మే 25లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెప్పారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల విచారణ ప్రక్రియ, మండలస్థాయిలో విచారణ టీముల ఏర్పాటుపై ఎల్డిఎం, డిఆర్డీఏ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఎంపిడివోలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి ఎస్సీలు 6711 మంది, ఎస్టీలు 2333 మంది, బిసిలు 11225 మంది, ఈబిసిలు 401 మంది, మైనార్టీలు 749 మంది, క్రిస్టియన్లు 9 మంది దరఖాస్తులు చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో విచారణ చేయుటకు ఎంపిడిఓ, మండల ప్రత్యేక అధికారి, బ్యాంక్ మేనేజర్లు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి అధికారులు, డిఆర్డీఏ సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యూనిట్లు ఏర్పాటు చేయు లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని సూచించారు. లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిష్పక్షపాతంగా, మిగతా 2లో..

# తొర్రూరులో మత్తడి నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- జెసిబితో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) : మండలంలోని తొర్రూరు ఊర చెరువు మత్తడి నీటి ప్రవాహానికి తెగి పోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వర్షాకాలం నాటికి మత్తడి నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. ఊర చెరువు మత్తడి నిర్మాణానికి రూ ,19 లక్షలు మంజూరు కావడంతో మంగళ వారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి జెసిబి తో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. గత ఐదేళ్లుగా మత్తడి తెగిపోయినప్పటికీ గత పాలకులు పట్టించుకోక



పోవడంతో రైతులు నష్టపోయారని తెలిపారు. మత్తడిని పూర్తి చేయడంతో చెరువు కట్ట నుండి అయంగారి పల్లి వరకు వెళ్లేందుకు సులువుగా ఉంటుందని, 40 లక్షలతో మత్తడిపై రోడ్డుమార్గాన్ని ఏర్పాటు చేయాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకే ప్రణాళికను రూపొందించా మన్నారు. తొర్రూరు గ్రామానికి చెందిన రైతుల సాగు భూములు చెరువు కట్ట దాటి వెళ్లాలని రైతులు తెలిపారు. రైతుల సౌకర్యార్థం కట్టపై రోడ్డు నిర్మించాలని రైతులు కోరారు. అంతకుముందు ఊర చెరువు సమీపంలో గల దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, ఐలమ్మ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, గడ్డం యాక సోమయ్య, వీరమనేని యాకాంతరావు, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు గ్రామ అధ్యక్షుడు చిలువేరు బాలరాజు, గోనె కార్తిక్ రెడ్డి, చిలువేరు సంపత్, పెనుగొండ రమేష్, మారుజోడు సంతోష్, కాంట్రాక్టర్ వర్రె వెంకన్న, ఐబి ఏ ఈ కమలాకర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతులకు చుట్టం

జరుగుతుందని తెలిపారు.ధన్నూర్ గ్రామంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంట పొలాలకు త్వరలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు వేయిస్తామని,అటవీ రెవెన్యూ అధికారుల సంయుక్త సర్వే నిర్వహించి అర్హత కలిగిన రైతులకు పట్టాలు అందించే కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టానికి సంబంధించి కల్చరల్ ప్రోగ్రాం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు వేసిన నాటకానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవి ఆర్డీవో టి వినోద్ కుమార్,బోథ్ మండల స్పెషల్ ఆఫీసర్ వాజిత్ మండల తహసిల్దార్ ఎంపీడీవో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఏపీవో ఏపీఎం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మే 25లోపు ఆర్వైవి దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జరగాలని సూచించారు. మండల స్థాయి విచారణ తదుపరి జిల్లా కమిటీ పరిశీలన చేస్తుందని, తుది జాబితా ఆయా కార్పోరేషన్స్ కు పంపనున్నట్లు తెలిపారు. యూనిట్లు ఏర్పాటును బట్టి ఎంపిక చేసిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ ద్వారా వచ్చిన అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, ఎల్డిఎం తిరుపతి, బిసి, ఎస్సి, ఎస్టీ శాఖల సంక్షేమ అధికారులు శైలజ, వెంకటేశ్వర్లు, పోశం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిడిఓలు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో సత్తా

నెరడిగొండ ఏప్రిల్22 (జనంసాక్షి) : తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్-2025 సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ మొదటి,రెండో సంవత్సర ఫలితాలను మంగళవారం రోజున ఫలితాలను విడుదల చేశారు.ఇందులో భాగంగా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించారు.కళాశాలలో ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 67%,అలాగే ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత 83% శాతం పొందారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి నందు మౌనిక 803 మార్కులు,బిపిసి నందు అశ్విని 896మార్కులు, సీఈసీలో సిడం లింగు 690 మార్కులతోను అలాగే ప్రథమ సంవత్సరం నందు ఎంపిసి లో జ్ఞానేశ్వర్365 మార్కులు,బిపిసి నందు ఇందిర 351మార్కులు, సీఈసీలో మహేశ్వరి 382 మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం 40లో 37మంది విద్యార్థినిలు టాపర్ గా నిలిచారు.బిపిసి నందు యోగిత 376/440 మార్కులు సాధించారు, ఎంపిసిలో సానియమిరజ ఖాన్ 357/470 మార్కులతోను,ఇంటర్ ద్వితీయ సంవత్సరం 52 విద్యార్థినులో 48 మంది టాపర్ గా నిలిచారు.బిపిసి లో జాదవ్ సరిత 862/1000,ఎంపిసి లో గెడం రేఖ 887/1000 మార్కులు సాధించి సత్తా చాటారు.అలాగే టిజిటిడబ్ల్యు యూఆర్ జేసీ బుగ్గారాం కళాశాల మొదటి సంవత్సరం 97శాతం ఉత్తీర్ణత మొత్తం హెచ్ఈసీలో హిరజ్యోతి 450మార్కులు సాధించారు.సీఈసీ లో తిరుమల 442మార్కులు, ద్వితీయ సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించి సత్తాచాటారు.సీఈసీలో పూజ923 మార్కులు, సీఈసీ వైశాలి 887 మార్కులు, హెచ్ఈసీలో శిరీష 869మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించి టాపర్ నిలిచి ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకుల బృందం అభినందించారు.

# యువకుడి హత్య కేసులో ఐదుగురు అరెస్ట్

తన మామాగారికి ఆరోగ్య పరీక్షలకై కోసం తన భర్తతో పాటు, సాయి ప్రకాశ్‌తో కలిసి హన్మకొండకు కారులో వచ్చినట్లుగా నిందితుడు శ్రీనివాస్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో, వెంటనే నిందితుడు శ్రీనివాస్ మిగితా నిందితులతో కల్సి అదే రోజు రాత్రి మృతుడు సాయి ప్రకాశ్ ఒంటరిగా ప్రయానిస్తున్న కారును ఆటో వెంబడిస్తూ సుమారు రాత్రి 11.30 సమయంలో నిందితులు గోపాల్‌పూర్ క్రాస్ రోడ్ వద్ద వున్న బేబి సైనిక్ స్కూల్ వద్ద నిందితులు కారు అడ్డగించి నిందితులు కారులో ఎక్కి కారును నడుపుతూ మృతుడు సాయి ప్రకాశ్ తీవ్రం కొట్టుకుంటూ హసన్‌పర్తి శివారు ప్రాంతంలో కారు ఆపి మృతుడు సాయి ప్రకాశ్‌ను నిందితులు శాలువతో గొంతుని బిగించి దారుణంగా హత్య చేసారు. హత్య అనంతరం నిందితులు మృతుడి కారులోనే హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెడు గడ్డ తండా గ్రామ శివారులోని ఓ బావిలో మృతుడి మృతదేహాన్ని పడవేసి నిందితులు తిరిగి వేలేరు మీదుగా హన్మకొండ ఏషియన్ మాల్ ప్రాంతంలో కార్‌ను పార్క్ చేసినట్లుగా నిందితులు పోలీసుల విచారణలో వెల్లడించారు. మరుసటి రోజున మృతుడి మృతదేహాన్ని గుర్తించి జిల్లెడు గడ్డ తండా గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో అనుమానృదంగా మరణించిన వ్యక్తిగా హుస్నాబాద్ పోలీసులు కేసును నమోదు చేసుకున్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ఇన్స్‌స్పెక్టర్ సతీష్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిష నర్ అభినందించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ మనన్ భట్ పాల్గొన్నారు.

# మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానం అనుసరణీయం

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం

కొత్తగూడ ఏప్రిల్ 22 (జనంసాక్షి) : సిపిఐ ఎంఎల్ 56వ ఆవిర్భావ దినోత్సవం, అక్టోబర్ రష్యా విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ 145వ జయంతి సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పొలడుగు కృష్ణ స్మారక భవనం ముందు జెండా గద్దెపై సుత్తి కొడవలి గుర్తు ఎర్రని జెండాను ఆవిష్కరించి లెనిన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. మండలంలోని ముష్మి, లడాయి గడ్డ, బొత్త వానిగూడెం, ఎదుళ్లపల్లి, పొగుళ్లపల్లి, పెగడపల్లి, ఓటాయి, ఎంచగూడెం,గుండంపల్లి, లక్ష్మిపురం, దుర్గారం, గుంజేడు తదితర గ్రామాలలో పార్టీ ఆవిర్భవం సందర్భంగా జెండాలు ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న లెనిన్ పుట్టిన రోజున,భారతదేశంలో చారిత్రిక రాజకీయ నేపథ్యంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది.నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో అర్ధవలస అర్ధ భూస్వామ్య సమాజాన్ని కూల్చి నూతన సమాజాన్ని ఆవిష్కరించడం కోసం ఎందరో అమరవీరులు తమ రక్తాన్ని నేలతల్లి ముక్తి కోసం ధారపోశారని అన్నారు.వర్గ సంకర రాజకీయాలను ఓడించి విప్లవ రాజకీయాలు విప్లవ పందాను ముందుకు తీసుకొచ్చి దేశ ప్రజల ముందు నిలబెట్టింది.



పార్లమెంటరీ రాజకీయాల ద్వారా ఈ వ్యవస్థ మారదని దీర్ఘకాల ప్రజాయుద్ధపంద అంతిమంగా సాయుధ పోరాటం ద్వారా ఈ వ్యవస్థ మారుద్దని విశ్వసించి ఆచరించి దానికోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రజలకు విశ్వాసం కలిగించింది. సిపిఐ ఎంఎల్, నేటికీ ఆ రాజకీయాలే ప్రజల విముక్తికి మార్గమని ఆచరణలో రుజువైంది. నేడు బిజెపి హిందూ మతోన్మాదం పేరుతో దూకుడుగా ముందుకు వచ్చి ప్రజల మధ్య ఐక్యత లేకుండా మతం,కులం,విభజన రాజకీయాలకు పాల్పడుతుంది.మధ్య భారతదేశంలో మైనింగ్ కంపెనీల ప్రయోజనాల కొరకు అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి నక్సలైట్ల అణచివేత పేరుతో ఆపరేషన్ కగార్ ని తీసుకొచ్చి ఆదివాసీ అమాయక ప్రజలను లను హత్యలు చేస్తుందని ఆరోపించారు. తక్షణమే ఆపరేషన్ కగార్ ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానమే అనుసరణీయమని దాని వెలుగులో ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్




బెల్లంపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో మంగళవారం నంబలాకు చెందిన పూదరి ప్రమీల దేవి భీం రావు ముప్పై మూడవ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు డాక్టర్ పూదరి విజయ వాణి సహకారంతో గర్భిణులకు బాలింతలకు, దయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం - అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రివిధ్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి, జెరిపోతుల చంద్రకళ, సేవకులు పోతరాజుల తిరుపతి, రేపాక చంద్రశేఖర్, పల్లవు లక్ష్మి, కాడపాక మహేందర్, మరియు దాతలు, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

# మోడీ ప్రభుత్వ అమెరికన్ సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం




**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 22(జనంసాక్షి):** కేంద్ర ంలోని మోడీ ప్రభుత్వం ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న సామ్రాజ్య వాద దురహంకార విధానాలకు మద్దతు ఇస్తూ భారత దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు విమర్శించారు. ఈరోజు రష్యా సోషలిస్టు విప్లవ నిర్మాత కామ్రేడ్ లెనిన్ 145వ జయంతి మరియు సిపిఐ ఎంఎల్ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖిలా వరంగల్, పడమర కోటలో న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ బండి కోటేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశానికి వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు వ్యాన్స్‌తో మోడీ దేశానికి నష్టకరమైన రక్షణ ఇంధన మరియు స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయం పాడి పరిశ్రమ తదితర రంగాలలో అవమానకరమైన ఒప్పందాలు చేసుకునే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల జీవితాలతో దురంకార ట్రంప్ చెలగాట మాడుతుంటే ఇక్కడ మోడీ జె.డి వ్యాన్స్ పిల్లలతో ఆటలాడుకుంటున్నాడని ఆయన ఎద్దేవా చేశారు, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరే ట్ సంస్థలకు అప్పగిస్తున్నాడని అన్నారు అలాగే మధ్య భాగంలో ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి ప్రజలపై మారణకాండ కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా , వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న పోరాటాల్లో భాగ స్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు తీగల జీవన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత ఆదివాసీ బహుజ నులపై హిందూ మతోన్మాద దాడులు పెరుగుతున్నాయన్నారు .కేంద్ర ప్రభుత్వం మన ువాద విధానాలు అనుసరిస్తూ రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులను హరిచేస్తుందని ఆయన విమర్శి ంచారు .ఈ సమయంలో విప్లవ పార్టీల ఐక్యత ఆవశ్యకత ఏర్పడిందని ఆయన తెలియజేశారు. పాలకుర్తి సత్య నారాయణ, ఇనుముల కృష్ణ ,సుద్దాల వీరన్నల తోపాటు బండి రవి, మన్నే కరుణాకర్, పుప్పాల రవి, చంద్ర మౌళి పాల్గొన్నారు.

# అగ్ని వీర్ నియామకాల ఆహ్వానం



**భూపాలపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని నిరుద్యోగ అభ్యర్థులకు పట్టణ ద్వారా తెలియజేస్తున్న విషయం సికింద్రాబాద్‌లోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన యువకుల కోసం 2025 -26 సంవత్స రానికి సంబం ధించి అగ్ని వీర్ నియామక డ్రైవ్ నిర్వహించబడనుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు తెలియజేశారు అగ్నిపథ్ పథకంలో భాగంగా వివిధ విభాగాల్లో అగ్ని వీర్ నియామకానికి ఆర్మీ ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నియామకాల్లో అగ్ని వీర్ జనరల్ డ్యూట్, అగ్ని వీర్ టెక్నికల్, అగ్ని వీర్ క్లర్క్ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్ని వీర్ ట్రేడ్ మెన్ వర్గాల్లో నియామకాలు జరగనున్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్ దరఖాస్తుల గడువు: 12 మార్చి 2025 నుండి 25 ఏప్రిల్ 2025 వరకు పొడిగించబడింది మరింత సమాచారం కొరకు అభ్యర్థులు ఆర్మీ వెబ్సైట్ ను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకుని ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్రరఘు ప్రకటనలు తెలిపారు.

# బచ్పన్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**నిర్మల్‌రూరల్, ఏప్రిల్22,(జనంసాక్షి):** పట్టణంలోని బచ్పన్ స్కూల్ విద్యార్థులు స్థానిక ఆర్ కె కన్వెన్షన్ హాల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు అభినందించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ పిల్లల వైద్యులు పుదరి సాయికృష్ణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు ఆటలు, శారీరక క్రీడల్లో రాణించాలని ,అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలకు మొబైల్ ఫోన్‌లు దూరంగా ఉంచాలని కోరారు. ఆధ్యాత్మికత వైపు మల్లించంచాలని, రామాయణం, భాగవతం చదివించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అయ్యన్నగారిరచన, కరస్పాండెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ, సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు, శ్రీమంతం



**పెంచికల్ పేట్ ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** ,మండలంలోని గొంట్లపేట, , గ్రామపం చాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం రోజున పోషణ పక్షం, కార్యక్రమంలో భాగంగా, సి.డీ.పీ.ఓ, విజయలక్ష్మి, ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు శ్రీమంతం , చిన్న పిల్లలకు అన్నప్రసన , అక్షరాభ్యాసం, నిర్వహించారు. ప్రతి గర్భిణీ స్త్రీలు, తప్పకుండా పోషకాలు ఉన్న, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల, పుట్టబోయే బిడ్డ, ఆరోగ్యం గా, ఎదగడనికి ఆస్కారం ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, దాసరి. చంద్రమౌళి, , అంగన్వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# జాబ్ మేలపై అవగాహన సదస్సు



**భూపాలపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** జాబ్ మేలపై అవగాహన సదస్సు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఖాసీంపల్లి గ్రామంలో 12 , 13 వార్డు యూత్ అధ్యక్షులు గుమ్మడి లక్ష్మణ్ చల్ల అనిల్ గార్ల ఆధ్వర్యంలో జాబ్ మేళా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి హాజరై మాట్లాడుతూ. నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు భూపాలపల్లిలో ఈ నెల 27వ తేదీన భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్ లో నమోదు చేసుకోగలరనీ అన్నారు . భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి ఖాసీంపల్లి గ్రామంలో యువకులకి జాబ్ మేళా మీద అవగాహన కల్పించారు, యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, ఇలాంటి అవకాశాలు రావడం చాలా అరుదు అని అందరూ వినియోగించ కోవాలి. పుష్ప గ్రాండ్ దేవాలయం దగ్గర భూపాలపల్లి వద్ద కలదు. గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో బస్సు సౌకర్యం




**సారంగాపూర్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జవులి గ్రామానికి బస్సు సదుపాయం లేకపోవడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేని తమ సమస్యను వివరించారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెంటనే ఆర్టీసీ డిఎంతో మాట్లాడి బస్సు సదుపాయం కల్పించారు. బస్సు ప్రారంభమవడంతో గ్రామస్తులు బస్సు ప్రయాణం సౌకర్యం అవటంతో ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉట్ల రాజు, ప్రశాంత్ రెడ్డి, బంగ్లా మధుకర్, బుర్రి మహేష్, సురేందర్ వీడిసి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీతో పేద కుటుంబాల్లో సంతోషం





**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**
**- ఓ నిరుపేద ఇంట్లో నేలపై కూర్చొని భోజనం చేసిన ఎమ్మెల్యే**

**జయశంకర్ భూపాలపల్లి ,(జనంసాక్షి):** నిరుపేదలకు రేషన్ కార్డు ద్వారా ఉచితంగా సన్నబియ్యం అందించడంతో ఆ కుటుంబాల్లో ఆనందం వెల్లివిరు స్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన దారకొండ నాగరాజు ఇంట్లో మంగళవారం నేలపై కూర్చుని ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందన్నారు. రాష్ట్రంలో నిరుపేద కుటుం బాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు వరంగా మారిం దని ఆయన అన్నారు. అనంతరం భోజనం ఏర్పాటు చేసిన పేద కుటుంబానికి తమ వంతుగా ఎమ్మెల్యే దుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, , కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

### విజయదుంబిది మోగించిన ఎడ్లపల్లి

# మోడల్ కళాశాల విద్యార్థులు

**మల్హార్, ఏప్రిల్ 22(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలంలో ఎడ్లపల్లి పీఎం మోడల్ కళాశాల విద్యార్థులు గత రికార్డును తిరగరాసి కొత్త చరిత్ర సృష్టించిన కళాశాల విద్యార్థులు. ఇంటర్ మీడియేట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మీనం శ్రీజ 460/470, ఈగ శిరీష 453/470,బైపీసీ విభాగంలో యాదండ్ల శ్రీవిగ్న 415/440, సీఈ సి విభాగంలో తోట అలేఖ్య 453/500 ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఇంటర్ మీడియేట్ ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగంలో నూకల శ్వేత 932/1000, బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో జాగరి మధుమిత 919/1000, సీఈసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో అనుముల వైష్ణవి 960/1000 మండల స్థాయిలో నిలవడం జరిగింది. ప్రభుత్వ కళాశాలలో చదివిన మట్టిలో మాణిక్యాలు అని పలువురు అభినందనలు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన బాలబాలికలను,అధ్యాపక బృందాన్ని స్థానిక నాయకులు ,తల్లిదండ్రులు అభినందించారు.

## పశువులకు గాలికుంటు వ్యాది నిరోధక టీకాలు వేయించాలి

**నెరడిగొండ ఏప్రిల్22(జనంసాక్షి):** పాడి రైతులు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని వాగ్దరి గ్రామంలో పశువులకు సామూహిక ఉచిత గాలికు ంటు వ్యాది నిరోధక టీకాల వైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ నెల ఏప్రిల్ తేదీ16నుంచి మే నెల 17వ తేదీ వరకు గ్రామాల వారిగా గాలికుంటు నిరోధక టీకాల కార్యక్రమం కొనసాగుతోంది. పశు పోషకులు ప్రతి ఒక్కరూ తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్ పేర్కొన్నారు.

# భూభారతి చట్టంతో భూమి హక్కులు భద్రం

- భూభారతి చట్టంతో భూమి హక్కులు భద్రం
- భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం
- ఎమ్మెల్యే జీఎస్సార్, కలెక్టర్ రాహుల్ శర్మ
- చిట్యాల రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన




**చిట్యాల ఏప్రిల్ 22 (జనంసాక్షి):** భూ భారతి చట్టంతో భూమి హక్కులు భద్రంతో పాటు భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ హేమ ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ,కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్టీవో రవి పాల్గొన్నారు. ముందస్తుగా భూ భారతి చట్టం అమలు, అందులోని అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధరణి స్థానంలో తెచ్చిన భూ భారతి చట్టం రికార్డులలో తప్పులు సవరణకు అవకాశం ఉందని తెలిపారు. దరణిలో అప్పీలు చేయడా నికి అవకాశం లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాల్సి ఉండటం వల్ల 10 సంవత్సరాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు కూడా ఏమి చేయలేకపోయారని, రెవెన్యూ వ్యవస్థకు తీరని కళంకం తెచ్చారని, ఆనాడు రైతులు అధికారులపై పెట్రోల్ పోసిన ఘటనలు జరిగాయని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమ యంలో అధికారంలోకి రాగానే రైతుల సమ స్యలు పరిష్కారానికి సులభమైన చట్టాన్ని తెస్తా మని ప్రకటించారని అన్నారు. భూ భారతి చట్ట ంపై ప్రజలకు అవ గాహన కల్పించడం, వారి నుండి సలహాలు, సూచనలు తీసుకుని చట్టంలో క్రోడికరిం చుటకు జిల్లాలో భూ భారతి చట్టంపై పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూ భారతి చట్టంపై ప్రజల నుండి సలహా లు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు. జూ న్ 2వ తేది నుండి చట్టం అమల్లోకి రానున్న ట్లు తెలిపారు.భూమి ఉన్న ప్రతిఒ క్కరికి హక్కులు కల్పిస్తామని అవినీతి రహిత సేవలు అందిస్తామని, ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా సేవలు పార దర్శకంగా, నిష్పక్షపాతంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. భూ భారతి చట్టంపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందుకోసం భూ భారతి సమాచార కరపత్రాలు ప్రతి ఇంటికి అందించనున్నట్లు తెలిపారు. మనిషికి ఆధార్ ఎలా ఉందో భూమికి భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. భూదార్ జారీ వల్ల అన్ని రికార్డులు పకడ్బందీగా భద్రపరచడం జరుగుతుందని అన్నారు. సాదా బైనామా పెద్ద సమస్య అని జూన్ 2, 2014 ముందు కొనుగోలు చేసి సాగులో ఉన్న వారిని ప్రామాణికంగా తీసుకుని మీ సేవ ద్వారా ఆన్లైన్ చేసిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరణిలో 33 మాడ్యుల్స్ ఉన్నాయని కానీ దర ణిలో 6 మాడ్యుల్స్ మాత్రమే ఉన్నాయని, చాలా సులభంగా భూ సమస్యలు పరిష్కారం కొరకు ఈ చట్టం ఉపయోగ పడుతుందని తెలిపారు. చిలుకల రాయకొమురు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం కొమురయ్య, బుర్ర లక్ష్మణ్, అల్లం రాజు, గ్రామాలమాజీ సర్పంచ్లు రైతులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**చెన్నారావుపేట,ఏప్రిల్22 (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా గ్రామాల్లోని భూ సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి భూ భారతి చట్టం -2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధరణి పేరుతో గత పాలకులు గ్రామాల్లో విచ్చలవిడి చేశారన్నారు.వందల ఎకరాల భూములను నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశాని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవోలకు అధికారాలను అప్పగించి పెండిం గ్ లో ఉన్న సాధా బైనామాలను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నట్లు తెలిపారు. అంతేకాక భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాల ని చటంలో చేర్చినట్లు తెలిపారు.ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారని గ్రామాలలో ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని తెలిపారు. గ్రామాలలో భూ సమస్యలు ఉన్నవారు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్క రిం చుకోవాలని ఆయన కోరారు. అనంతరం భూభారతి చట్టం గురించి జిల్లా కలెక్టర్ సత్య శారద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, తహసిల్దార్ ఫణి కుమార్, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నె బొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దన రమేష్, తప్పె ట రమేష్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షరాలు కర్నాటి పార్వతమ్మ, మహి ళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, జిల్లా మహిళ కాంగ్రెస్ కార్యదర్శి రమా బాయి, ఆవుల రాములు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్, నాయకులు బొంత శ్రీను, కుంగుండె కుమారస్వామి, చెవ్వ వెంకటేశ్వర్లు, గిర్ధవర్లు మహమ్మద్ రషీద్, మమత, జూనియర్ అసిస్టెంట్ అంజద్ ఖాన్, పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థినికి "గిన్నిస్ వరల్డ్ రికార్డ్"



**పాలకుర్తి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** భారత్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యం లో నిర్వహించిన సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శన లో కాజీపేట శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న 2 వ తరగతి కి చెందిన వూట్ల హాసిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్లో చోటు సంపాదించుకుందని పాఠశాల ప్రిన్సిపాల్ అనితా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనితా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కళలు,ఆటలు అన్నింటిలో ఆసక్తి కనబర్చేలా విద్యార్థులని తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ని ప్రశంశా పత్రంతో సత్కరించి పిల్లలను ఇలాంటి కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబర్చేలా ప్రోత్సహిస్తున్నందుకు తల్లి దండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఛైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్, అకడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య , డిజిఎం చేతన్,ఎజిఎం రాజేశ్వర్ రెడ్డి,కో ఆర్డినేటర్లు సరితా ,మహాలక్ష్మి , పాఠశాల ప్రిన్సిపాల్ అనిత రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**భీమదేవరపల్లి:ఏప్రిల్ 22(జనంసాక్షి) :** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొమ్ముల వీరస్వామి మృతి చాలా బాధాకరం మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు.భీమదేవరపల్లి మండలంలోని కొప్పురు గ్రామానికి చెందిన.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కొమ్ముల వీరాస్వామి, ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన.కుటుంబాన్ని మంగళవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే మాజీ వొడితల సతీష్ కుమార్ ఫోన్లో వారి కుటుంబాన్ని పరామర్శించి. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నుంచి మంచి నాయకుని కోలిపో వడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు రచ్చ సంపత్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గద్ద కుమారస్వామి, అంబాల చక్రపాణి,ఎమ్మార్పీఎస్ నాయకులు రేణికుంట్ల బిక్షపతి ,కొత్తకొండ నాగరాజు,కొమ్ముల ప్రసాద్, సుంచు శ్రీనివాస్,కొమ్ముల రమేష్,సుంచు కుమారస్వామి,కొమ్ముల రవీందర్, గడిపే బిక్షపతి,కొముల రాజు, ఉన్నారు.

## విజయదుంబిది మోగించిన ఎడ్లపల్లి మోడల్ కళాశాల విద్యార్థులు



**మల్హర్, ఏప్రిల్ 22(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలంలో ఎడ్లపల్లి పీఎం మోడల్ కళాశాల విద్యార్థులు గత రికార్డును తిరగరాసి కొత్త చరిత్ర సృష్టించిన కళాశాల విద్యార్థులు. ఇంటర్ మీడియేట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మీనం శ్రీజ 460/470, ఈగ శిరీష 453/470,బైపీసీ విభాగంలో యాదండ్ల శ్రీవిగ్న 415/440, సీఈ సి విభాగంలో తోట అలేఖ్య 453/500 ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఇంటర్ మీడియేట్ ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగంలో నూకల శ్వేత 932/1000, బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో జాగరి మధుమిత 919/1000, సీఈసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో అనుముల వైష్ణవి 960/1000 మండల స్థాయిలో నిలవడం జరిగింది. ప్రభుత్వ కళాశాలలో చదివిన మట్టిలో మాణిక్యాలు అని పలువురు అభినందనలు తెలిపారు.ఉత్తీర్ణత సాధించిన బాలబాలికలను,అధ్యాపక బృందాన్ని స్థానిక నాయకులు ,తల్లిదండ్రులు అభినందించారు.

## విజ్ డమ్ హైస్కూల్‌లో ఘనంగా జరిగిన ప్రపంచ ధరిత్రీ దినోత్సవ వేడుకలు



నర్సంపేట ఏప్రిల్ 22 (జనంసాక్షి): ప్రపంచ ధరిత్రీ దినోత్సవ సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయని పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్సీఈఆర్టీ సౌత్ ఇండియా కోఆర్డినేటర్, ఎన్సీఈఆర్టీ మెంబర్ డాక్టర్ సీపీ ప్రసాద్ బాలలనుద్దేశించి మాట్లాడుతూ నేల తల్లికి జ్వరం వచ్చిందని, దీన్ని తగ్గించాలంటే విరివిగా మొక్కలను నాటి, వాటి పరిరక్షణకు మనమంతా నడుంబిగించాలని లేనియెడల మన మనుగడే ప్రశ్నార్థకమవుతుందని, ప్రస్తుతం భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కానీ హాని కలిగించకుండా ఉంటే చాలు అని, అందుకోసం అవగాహన అవసరమని పర్యావరణం, వాతావరణంతో పాటు పరిరక్షణపై అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయని, ఈ క్రమంలోంచి వచ్చిందే ప్రపంచ ధరిత్రి దినోత్సవమని,1970 నుంచి ప్రారంభమైన ఈ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా 190 కంటే ఎక్కువ దేశాల్లో ఏప్రిల్ 22న ధరిత్రి దినోత్సవం గా జరుపుకుంటున్నాయి. భూగోళంపై మానవ ప్రభావాన్ని తెలియజేయడం, అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని, పెరుగుతున్న భూతాపం, వాతావరణ కాలుష్యం పర్యావరణ పరిరక్షణ విషయమై ప్రజల్లో అవగాహన పెంచి అంతరించి చిపోతున్న జీవజాతులను కాపాడుకోవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అతిథిగా పాల్గొన్న వినియోగ దారుల మండలి జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ 2009 నుంచి ఐక్యరాజ్యసమితి ఈరోజు ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే గా ప్రకటించిందని, భూమితో మానవాళికి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించడం దీని ముఖ్య ఉద్దేశ్యమని ఈ ధరిత్రి దినోత్సవంలో భాగంగా మనమందరం ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని, ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, వీలైనన్ని మొక్కలు నాటాలని, ప్రతి విద్యార్థి తమ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటడంతో పాటు, దానిని పరిరక్షించాలని వారు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది మనం మండుతున్న ఎండలు చూస్తూనే ఉన్నామని గత కొన్నేళ్లుగా పెరుగుతున్న కాలుష్యమే ప్రధాన కారణమని, వాతావరణ కాలుష్యం వల్ల ఓజోన్ పొర దెబ్బతిందని, అదేవిధంగా అడవులు తగ్గిపోతున్నాయని, వేడి పెరగడం వల్ల హిమాలయాల్లో ఉన్న మంచు కరిగిపోతుందని, భూమి ఉమ్మడి ఆస్తి కాబట్టి దీన్ని రక్షించుకోవడానికి మనమందరం గట్టి ప్రయత్నం చేయాలని వారు తెలిపారు. స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ మనకున్న సమాచారం మేరకు భూమిపై మాత్రమే జీవరాశి మనుగడ సాగించడానికి అవకాశం ఉందని, ఇతర గ్రహాలపై ఇందుకు అనుకూలమైన వాతావరణం ఉందో లేదోనని శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారని, సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అని దీని పరిరక్షణ కోసం విద్యార్థులతో పాటు మనమందరం కృషి చేయాలని తెలిపారు. తదనంతరం అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ విద్యార్థినీ విద్యార్థులతో, ఉపాధ్యాయులతో భూ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, హారిక, సుకన్య, అరుణ, రమ్య, ఆంజనేయులు, సుహాసిని లతోపాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయాలి



బెల్లంపల్లి, ఏప్రిల్ 22, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ కు ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో దాదాపు పదివేల పైచిలుకు కార్మికులు ఉన్నారని కార్మికుల కోసం అడ్డా మీద వాటర్ సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కొన్ని సంవత్సరాల నుండి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా కూలీల దాహన్ని మాత్రం తీర్చడం లేదని అన్నారు. రెక్కడితే డొక్కాడని నిరుపేదలు ప్రభుత్వాన్ని మణులు, మాణిక్యాలు, అడగడం లేదని దాహం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులు చేస్తున్నారని అన్నారు. అడ్డ కూలీల బాధలు మాత్రం ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు గానీ పట్టించుకోకపోవడం చాలా వింతగా విచిత్రంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా అడ్డా కూలీల కోసం చలివేలింద్రాలు ఏర్పాటు చేయాలని, జిల్లా అధికారులు స్పందించాలని, వెంటనే బెల్లంపల్లిలో ఉన్న అడ్డా కూలీల ప్రాంతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఎంసీపీఐయూ నాయకుడు సబ్బని రాజశేఖర్ ఉన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### – ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రాథమికోన్నత పాఠశాల, చెల్పూర్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేసిన నృత్యాలు, కోలాటాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు నమ్మకాన్ని కలిగిస్తాయన్నారు. బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతుందన్నారు. చదువుతో పాటు ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరారు. విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని అన్నారు. చెల్పూర్ పాఠశాలలో వాష్ రూమ్స్, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు టెంకాయ కొట్టి, నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని చెప్పారు. గణపురం మోడల్ పాఠశాలలో డైనింగ్ హాల్, సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎంపిడిఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


### ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి

## నూతన కమిటీ ఎన్నిక



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 22 (జనంసాక్షి): ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ కమిటీ గౌరవ అధ్యక్షుడు పిలుమల్ల గట్టయ్య తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆరంధ స్వామి, ప్రధాన కార్యదర్శి ఈదునూరి సారంగారావు, కోశాధికారి బండ అమర్నాథ్ రెడ్డి, ముఖ్య సలహాదారుడు కలువల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి అరెల్లి గోపికృష్ణ, కార్యనిర్వాహణ అధ్యక్షుడు గంగారపు గౌతమ్ కుమార్, ఉపాధ్యక్షులు మారపల్లి వేణుగోపాల్ రెడ్డి, కొండ శ్రీనివాస్, నాంపల్లి గట్టయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి పొనగంటి దుర్గా రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శులు నెల్లూరి శ్రీనాథ్, పురుషోత్తం గంగులు యాదవ్ లను ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా దాసరి స్వామి, కొమ్ము సదానందం, దుర్గం వెంకటస్వామి, మాషపత్రి ప్రవీణ్, మోరే రవీందర్ లు ఎన్నికైనట్లు గౌరవ అధ్యక్షులు గట్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారుడు కలువల శ్రీనివాస్, అధ్యక్షులు ఆరంద స్వామి మాట్లాడుతూ ప్రతి వర్కింగ్ జర్నలిస్టు ఐక్యతతో ఉండాలని, ఎన్నికైన సభ్యులకు ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ, పలు యూనియన్ సంఘాల నాయకులు సహకరించాలని కోరారు.

### దిలవార్పూర్ కెజిబివి కళాశాల విద్యార్థుల ప్రభంజనం



K. POOJA 946/1000

A.Savitha 933/1000

నిర్మల్‌రూరల్, ఏప్రిల్22, (జనంసాక్షి): మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో దిలవార్పూర్ కస్తూర్బా జూనియర్ కళాశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల ఎస్‌ఓ అపర్ణ తెలిపారు, ఇంటర్ మొదటి సంవత్సరంలో 59 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 59 మంది విద్యా ర్థులు పాసయ్యారని,అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 53 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 53 మంది విద్యార్థులు పాసయ్యారని తెలిపారు.ప్రతిమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 946,934,935,మార్కులు సాధించి జిల్లాలో మెరుగైన ఫలితాలు సాధిం చారని తెలిపారు.

## ఆన్లైన్ రాజీవ్ యువ వికాసం ఫారంను మున్సిపల్ కార్యాలయంలో అందించండి

ఖానాపూర్‌రూరల్ 22 ఏప్రిల్ (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా పేద ప్రజల కోసం స్వయం ఉపాధి దరఖాస్తులను ఎవరైతే ఆన్లైన్‌లో అప్లై చేసాక ఇచ్చిన ఫామ్ తో పాటు వాటికి జతగా జిరాక్స్ కాపీ ని ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో అందించాలని ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ జాధవ్ కృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు.

### ప్రతిభ కనబర్చిన కేజీబీవీ పాఠశాల విద్యార్థులు

దస్తురాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రత్యేక అధికారిణి తిరుమల తెలిపారు. ఆమె మాట్లాడుతూ మొదటి సంవత్సర విద్యార్థులలో బైపీసీ విభాగంలో వందన 405 మార్కులతో, ఎంపీసీ విభాగం లో అమూల్య 392 మార్కులతో ఉత్తమ ప్రతిభ చూపారని తెలిపారు. అలాగే రెండవ సంవత్సర విద్యార్థులలో బైపీసీ విభాగం నుండి వర్దెల్లి మహిత 950 మార్కులతో, శ్రావణి, అను 946 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబర్చిరాని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు అని తెలిపారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



**బచ్చన్నపేట ఏప్రిల్22 (జనంసాక్షి) :** మండలంలోని కొడవటూర్ గ్రామంలో నిర్వ హిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్ట ర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శి ంచి, పరిశీలించారు. ఈ సందర్భం గా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపా యాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, గన్ని సంచు లు అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎలాంటి అలస త్వం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేం ద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని తెలి పారు. ఈ కేంద్రం పరిశీల నలో డీటీ సీఎస్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికా రులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గౌతమి విద్యార్థుల ప్రభంజనం




**మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(జనంసాక్షి):** 2025 విద్యా సంవత్సరంలో మహబూబాబాద్ జిల్లాలోని గౌతమి కాలేజ్ విద్యార్థులు స్టేట్ ర్యాంకులో విజయ దుందుబీని మోగించడం జరిగింది. ఈ సందర్భంగా గౌతమి కళాశాల ప్రిన్సిపల్ డా,అరుణ్ కుమార్ మాట్లాడుతూ 2025 విద్యాసంవత్సరం ఇంటర్ ఫలితాల్లో గౌతమి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ రెండోవ సంవత్సర విభా గంలో ఎన్ వర్షిణి 990 మార్కులతో స్టేట్ 5వ ర్యాంక్ సాధించింది ఎంపీసీ మొద టి సంవత్సర విభాగంలో కే చందన 466 మార్కులు సాధించి స్టేట్ 3వ ర్యాం కును సాధించరు బైపీసీ రెండొవ సంవత్సర విభాగంలో జి యాశీక 974 మార్కు లు సాధించింది ఎంపీసీ రెండో సంవత్సరంలో ఏ దివ్య 981 మార్కులు శివ కళ్యాణి 966 మార్కులు బి.గణేష్ 953 మార్కులు ఎమ్డి ఇమ్రాన్ 936 మార్కు లతో విజయ కేతనం ఎగురవేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో అజయ్ చౌదరి 462 మార్కులు ఎల్ కీర్తన 461 మార్కులతో టాపర్లుగా నిలిచారని ప్రిన్సి పాల్ డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. ఇటువంటి అత్యున్నత ఫలితాలు సాధిం చిన గౌతమి కళాశాల కరస్పాండెంట్ ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావు డైరెక్టర్ సంధ్యారాణి ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ అధ్యాపక బృందం భాస్కర్ రవి శేఖర్ సరిత సంపత్ రఘు విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 22 (జనం సాక్షి) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరిం చుకొని శ్రీస్వామివారికి అష్టదళ పాద పద్మారాధ న పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రావణ నక్షతము పురస్కరించుకొని మూలమంత్ర హవనము స్వామివారి కల్యాణము ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట పల్లి శ్రీధర్ రావు, కిరణ్మయి దంపతులు 516రూపాయలు, అన్నమనేని హను మాన్ ప్రసాద్, అనుష 516 చెల్లించి అష్టదళ పాదపద్మారాధన సేవలో, స్వామి వారి కల్యా ణంలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి, పట్టణాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించి నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కిరణ్మయి, కార్య నిర్వాహ ణాధికారి బి.లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేశ్,జూనియర్ అసిస్టెంట్ కే.మోహన్ , ప్రధా న అర్చకుడు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమా చా ర్యులురికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజ శేఖర్, మహేష్, కృష్ణ,అన్నప్రసాద దాతలు సత్యనారా యణ - విజయ,పేరి లక్ష్మణ్ రావు శర్మ - ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమం భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**




**మహబూబాబాధ్,ఏప్రిల్22 (జనంసాక్షి):** నూతన చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకు ంటామని జిల్లా కలెక్టర్అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభార తి - చట్టం 25, అవగాహన సదస్సు మంగళ వారం భూపతిపేట గ్రామ రైతువేదికలో జిల్లా కలెక్ట ర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి పిపిటి చదివి వినిపించి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 పై అవ హన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ అండ్ జిల్లా మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వో ఆర్ చట్టం అని దాని ప్రకారం దరఖాస్తు చేసుకు న్న భూ సమస్యలు కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయ ం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు గతం లో భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు ఇప్పుడు సామాన్య ప్రజలకు రైతులకు అందు బాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రతి ఒక్కరికి గ్రామ అధికారి నుండి కలెక్టర్ స్థాయి వరకు వివిధ సమయాలు కేటాయించడం జరిగి ందని ఆ సమయాలలో దరఖాస్తు రైతు రైతు యొక్క క్షేత్రస్థాయి పరిశీలన చేసి తగు న్యాయం చేయడానికి ఈ చట్టం చాలా ఉపయోగ పడుతు ందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహా యం సేవలు అందించడం జరుగుతుందని, హ క్కుల రిజిస్టర్ నిర్వహణ ప్రకారం, రైతు యొ క్క ఆధార్ లింకు ద్వారా భూధార్ నెంబర్ కేటా యించడం జరుగుతుందని, రైతు యొక్క భూమి సర్వే చేసి మ్యాపులు ఫిక్స్ చేయడం జరుగుతు ందని తెలిపారు. అందుకోసం ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. ధరణి సమయంలో రెవెన్యూ అధికారులు సామాన్య ప్రజలకు రైతుల కు న్యాయం చేయలేక పోయారని ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఈ చట్టం ద్వారా అప్పీళ్లు, దరఖా స్తుల స్థితిగతులు వేగంగా సేవలు అందుతాయ న్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్ర హ్మచారి గత ధరణి, ప్రస్తుత భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025ల వ్యత్యాసం సేవ లపై క్లుప్తంగా రైతులకు వివరించారు. రైతు ఆకుల రమేష్ అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సమా ధానం చెప్పి భూభారతి చట్టం ద్వారా సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి ఏ శ్రీనివాస్ స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ ఎంపిడిఓ వీరస్వామి సంబంధిత అధికారులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

- బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- బిఆర్ఎస్ మండల బాధ్యులు బాల్నె వెంకన్న
- గులాబీ జాతరకు రావడానికి సిద్ధమంటున్న నూతన దంపతులు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 22(జనంసాక్షి) :** ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వ హించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల బాధ్యులు, సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న అన్నారు. మం గళవారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని జోజిపేట నారాయణ తండా గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అనం తరం బిఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవి ష్కరించారు. ఈ నెల 27న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ కు గ్రామాలలో నుండి జనం పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన నూతనంగా వివాహం చేసుకున్న హరీష్ -అంకితలు ఎల్కతుర్తి సభకు రావడానికి మే ము కూడా సిద్ధంగా ఉన్నామని మాటిచ్చారు. వారిని బిఆర్ఎస్ నాయకులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ అంద్ర విజయ రాణి బాల జోజి, గ్రామ క్లస్టర్ ఇంచార్జి కుసుమ నరేందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో కస్తూర్బా విద్యార్థినీల ప్రభంజనం

- అభినందించిన కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 22(జనంసాక్షి):** ఇం టర్ ఫలితాలలో చెన్నారావుపేట కస్తూర్బా వి ద్యార్థినిలు ప్రభంజనం సృష్టించారు. ఎంఎ హెచ్ డబ్ల్యు, సిఈసి రెండు విభాగాలలో కలిపి 92 శాతం విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి మంగళవారం తెలిపారు. ఎంపీహె చ్ డబ్ల్యూ విభాగంలో మొదటి సంవత్సరంలో 495/500 మార్కులు సాధిం చి పి.ఐశ్వర్య జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. 478/500 మార్కులతో బి.మహేశ్వరి రెండవ స్థానాన్ని సాధించింది. ఎంపి హెచ్ డబ్ల్యు రెండవ సం వత్సరంలో 979/1000 మార్కులతో టి.వైష్ణవి జిల్లా ప్రథమస్థానం సాధిం చడం జరిగింది. సీఈసీ రెండవ సంవత్సరంలో 864/1000 మార్కులతో ఎన్. జలజ కళాశాలలో ప్రథమ స్థానం, సిఈసి ప్రథమ సంవత్సరంలో ఏ. నిఖిత 374/500 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంసాధించింది. ఇంట ర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు సుజాత, మౌనిక, ఉమ, కవిత, సరిత, భార్గవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో సంపూర్ణ రక్షణ



**ఖానాపూర్ 22 (జనం సాక్షి):** సీసీ కెమెరాల ఏ ర్పాటుతో సంపూర్ణ రక్షణ చేకూరుతుందని ఎస్సై శ్రా వణి అన్నారు. మంగళ వారం మండలంలోని రా మ్ రెడ్డి పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. ప్రధాన దారిని అనుకొని ఉన్న గ్రామం కావడంతో ప్రమాదాల సమయంలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివృత్తి సులభతరం అవుతుందని అన్నారు. అలాగే అపరిచిత వ్యక్తులు రావడం తదితర అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతాయని సూచించారు. గ్రామంలో ఎలాంటి అపరిచిత వ్యక్తులు కనిపించినా వెంటనే 100 కు డయల్ చేయాలని ఆమె అవగాహ న కల్పించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ ద్వారా సమాచారాన్ని అడిగినట్లయితే ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని ఆమె సూచిం చారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## మోడీ ప్రభుత్వ అమెరికన్ సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 22(జనంసాక్షి):** కేంద్ర ంలోని మోడీ ప్రభుత్వం ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న సామ్రాజ్య వాద దురహంకార విధానాలకు మద్దతు ఇస్తూ భారత దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు విమర్శించారు. ఈరోజు రష్యా సోషలిస్టు విప్లవ నిర్మాత కామ్రేడ్ లెనిన్ 145వ జయంతి మరియు సిపిఐ ఎంఎల్ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖిలా వరంగల్, పడమర కోటలో న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ బండి కోటేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశానికి వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు వ్యాన్స్‌తో మోడీ దేశానికి నష్టకరమైన రక్షణ ఇంధన మరియు స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయం పాడి పరిశ్రమ తదితర రంగాలలో అవమానకరమైన ఒప్పందాలు చేసుకునే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల జీవితాలతో దురంకార ట్రంప్ చెలగాట మాడుతు




ంటే ఇక్కడ మోడీ జె.డి వ్యాన్స్ పిల్లలతో ఆటలాడుకుంటున్నాడని ఆయన ఎద్దేవా చేశారు, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరే ట్ సంస్థలకు అప్పగిస్తున్నాడని అన్నారు అలాగే మధ్య భాగంలో ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి ప్రజలపై మారణకాండ కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా , వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న పోరాటాల్లో భాగ స్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు తీగల జీవన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత ఆదివాసీ బహుజ నులపై హిందూ మతోన్మాద దాడులు పెరుగుతున్నాయన్నారు .కేంద్ర ప్రభుత్వం మన ువాద విధానాలు అనుసరిస్తూ రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులను హరిచేస్తుందని ఆయన విమర్శి ంచారు .ఈ సమయంలో విప్లవ పార్టీల ఐక్యత ఆవశ్యకత ఏర్పడిందని ఆయన తెలియజేశారు. పాలకుర్తి సత్య నారాయణ, ఇనుముల కృష్ణ ,సుద్దాల వీరన్నల తోపాటు బండి రవి, మన్నే కరుణాకర్, పుప్పాల రవి, చంద్ర మౌళి పాల్గొన్నారు.

## అగ్ని వీర్ నియామకాల ఆహ్వానం

**భూపాలపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని నిరుద్యోగ అభ్యర్థులకు పట్టణ ద్వారా తెలియజేస్తున్న విషయం సికింద్రాబాద్‌లోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన యువకుల కోసం 2025 -26 సంవత్స రానికి సంబంధించి అగ్ని వీర్ నియామక డ్రైవ్ నిర్వహించబడనుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు తెలియజేశారు అగ్నిపథ్ పథకంలో భాగంగా వివిధ విభాగాల్లో అగ్ని వీర్ నియామకానికి ఆర్మీ ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నియామకాల్లో అగ్ని వీర్ జనరల్ డ్యూటీ, అగ్ని వీర్ టెక్నికల్, అగ్ని వీర్ క్లర్క్ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్ని వీర్ ట్రేడ్ మెన్ వర్గాల్లో నియామకాలు జరగనున్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్ దరఖాస్తుల గడువు: 12 మార్చి 2025 నుండి 25 ఏప్రిల్ 2025 వరకు పొడిగించబడింది మరింత సమాచారం కొరకు అభ్యర్థులు ఆర్మీ వెబ్సైట్ ను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకుని ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు ప్రకటనలు తెలిపారు.




## బచ్పన్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**నిర్మల్‌రూరల్, ఏప్రిల్22,(జనంసాక్షి):** పట్టణంలోని బచ్పన్ స్కూల్ విద్యార్థులు స్థానిక ఆర్ కె కన్వెన్షన్ హాల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు అభినందించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ పిల్లల వైద్యులు పుదరి సాయికృష్ణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు ఆటలు, శారీరక క్రీడల్లో రాణించాలని ,అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలకు మొబైల్ ఫోన్‌లు దూరంగా ఉంచాలని కోరారు. ఆధ్యాత్మికత వైపు మల్లించంచాలని, రామాయణం, భాగవతం చదివించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అయ్యన్నగారిరచన, కరస్పాండెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ, సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు, శ్రీమంతం

**పెంచికల్ పేట్ ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** ,మండలంలోని గొంట్లపేట, , గ్రామపం చాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళ వారం రోజున పోషణ పక్షం, కార్యక్రమంలో భాగంగా, సి.డీ.పీ.ఓ, విజయలక్ష్మి, ఆధ్వర్య ంలో గర్భిణి స్త్రీలకు శ్రీమంతం , చిన్న పిల్లలకు అన్నప్రసన , అక్షరాభ్యాసం, నిర్వహించారు. ప్రతి గర్భిణీ స్త్రీలు, తప్పకుండా పోషకాలు ఉన్న, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల, పుట్టబోయే బిడ్డ, ఆరోగ్యం గా, ఎదగడనికి ఆస్కారం ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,



దాసరి. చంద్రమౌళి, , అంగన్వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## జాబ్ మేలపై అవగాహన సదస్సు



**భూపాలపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** జాబ్ మేలపై అవగాహన సదస్సు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఖాసీంపల్లి గ్రామంలో 12 , 13 వార్డు యూత్ అధ్యక్షులు గుమ్మడి లక్ష్మణ్ చల్ల అనిల్ గార్ల ఆధ్వర్యంలో జాబ్ మేళా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి హాజరై మాట్లాడుతూ. నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు భూపాలపల్లిలో ఈ నెల 27వ తేదీన భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్ లో నమోదు చేసుకోగలరనీ అన్నారు . భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి ఖాసీంపల్లి గ్రామంలో యువకులకి జాబ్ మేళా మీద అవగాహన కల్పించారు, యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, ఇలాంటి అవకాశాలు రావడం చాలా అరుదు అని అందరూ వినియోగించ కోవాలి. పుష్ప గ్రాండ్ మైస ్మ్మ దేవాలయం దగ్గర భూపాలపల్లి వద్ద కలదు. ఈ కార్యక్రమానికి కాసిం పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల శ్యాము , మంగళపల్లి బాలరాజు , తాటి అశోక్ గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## పుష్కరాలపై నేడు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి సమీక్ష

**కాళేశ్వరం,ఏప్రిల్22,(జనంసాక్షి) :**సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రముఖ త్రివేణి సంగమ క్షేత్రం కాళేశ్వరం లో నేడు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ సమీక్షా సమావేశం నిర్వహిస్తారని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పుష్కరాల అభివృద్ధి పనులపై ఇప్పటికే పలుమార్లు క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆమె అభివృద్ధి పనులు ఎంతవరకు పూర్తయ్యాయో తెలుసుకోవాలని క్షేత్రస్థాయి పర్యటన జరపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమీక్షకు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు , ఆలయ అధికారులు హాజరవ్వాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## సన్న బియ్యం పంపిణీతో పేద కుటుంబాల్లో సంతోషం



- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- ఓ నిరుపేద ఇంట్లో నేలపై కూర్చొని భోజనం చేసిన ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి ,(జనంసాక్షి):** నిరుపేదలకు రేషన్ కార్డు ద్వారా ఉచితంగా సన్నబియ్యం అందించడంతో ఆ కుటుంబాల్లో ఆనందం వెల్లివిరు స్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన దారకొండ నాగరాజు ఇంట్లో మంగళవారం నేలపై కూర్చుని ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందన్నారు. రాష్ట్రంలో నిరుపేద కుటుం బాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు వరంగా మారిం దని ఆయన అన్నారు. అనంతరం భోజనం ఏర్పాటు చేసిన పేద కుటుంబానికి తమ వంతుగా ఎమ్మెల్యే దుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, , కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో బస్సు సౌకర్యం



**సారంగాపూర్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జవులి గ్రామానికి బస్సు సదుపాయం లేకపోవడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేని తమ సమస్యను వివరించారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెంటనే ఆర్టీసీ డిఎంతో మాట్లాడి బస్సు సదుపాయం కల్పించారు. బస్సు ప్రారంభమవడంతో గ్రామస్తులు బస్సు ప్రయాణం సౌకర్యం అవటంతో ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉట్ల రాజు, ప్రశాంత్ రెడ్డి, బంగ్లా మధుకర్, బుర్రి మహేష్, సురేందర్ వీడిసి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టసుఖాలే ముఖ్యం ప్రజాసేవకే అంకితం

**కాటారం, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** పదవులు ముఖ్యం కాదని, ప్రజల కష్టసుఖాలే ముఖ్యమని కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ అన్నారు. మంగళవారం ఆయన కాటారం మండల కేంద్రంలోని అంగడిబజార్లో గల బోరు మోటర్‌ను నూతనంగా బిగించిన అనంతరం మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాను ప్రజల మధ్యలో ఉండి పని చేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని జనార్ధన్ కోరారు. ఈ సందర్భంగా ఆ వాడలోని ప్రజలు జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు దుర్గం తిరుపతి, అక్కపాక మల్లయ్య, ఆనందం, అన్వర్ పాష తదితరులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల పోరాట దిక్సూచి లెనిన్




**గంగారం ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజల పోరాట దిక్సూచి లెనిన్ అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గంగారం– కొత్తగూడ సంయుక్త మండలాల కార్యదర్శిపూనెం ప్రభాకర్ అన్నారు. వీఐ లెనిన్ 155వ జయంతి సందర్భంగా నేడు గంగారం మండలం పందెం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలు జరిగి జోహార్లు అర్పించారు .శ్రామికవర్గంపై సాగుతున్న శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా విప్లవించే శక్తులకు లెనిన్ ఒక మార్గదర్శి అని ఆయన అన్నారు. గుత్త పెట్టుబడి దారులు కార్పొరేట్ కంపెనీలు అశేష శ్రామిక వర్గాన్ని ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని వారి తరఫున మహత్తర కమ్యూనిజం సిద్ధాంతాన్ని రష్యాలో అమలు చేసి పేదల రాజ్యాన్ని స్థాపించాడని అన్నారు. లెనిన్ ఇచ్చిన పోరాటస్ఫూర్తితో వివిధ రంగాల ప్రజలంతా వర్గ పోరాటాలలో ఉధృతం పాల్గొని తమపై సాగుతున్న దోపిడీ పీడల అణిచివేతలపై వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు.లెనిన్ పోరాటస్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ఐక్యంగా తిప్పి కొట్టాలని అన్నారు. అందుకు లెనిన్ 155 వ జయంతి స్ఫూర్తిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఇక బిక్షం మండల నాయకులు జోగ రాములు పి వైనాయకులు రవికుమార్ సందీప్ శ్రీను సమ్మయ్య స్వామి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**చెన్నారావుపేట, ఏప్రిల్ 22(జనంసాక్షి):** ఇంటర్ ఫలితాలలో అమీ నాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి మంగళవారం తెలిపారు. గురిజాల గ్రామానికి చెందిన పెండ్యాల అక్షయ బైపిసి సెకండియర్ విభాగంలో 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించింది. మంచిక లక్ష్మీ ప్రసన్న 861 మార్కులు, ఎంపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో వేమునూరి కీర్తన (జల్లిగ్రామం) 1000 మార్కులకు గాను 967 మార్కులు, బొల్లోజు రిషిత(తిమ్మరాయిని పహాడ్)927 మార్కులు, సీఈసి విభాగంలో కొంకాల సౌమ్య ( జల్లి గ్రామం) 837 మార్కులు, బాదావత్ మమత (సాదిరెడ్డిపల్లి) 699 మార్కులు, ఎంపీసీ ఫస్ట్ ఇయర్ విభాగంలో గంధం హాసిని 452/470 (జల్లి గ్రామం),యుద్ధమారి అంజని బైపిసి ఫస్టియర్ విభాగంలో 412/440 మార్కులు, జన్మ పూజిత ఫస్ట్ ఇయర్ విభాగంలో 399/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ అత్యుత్తమ మార్కులు ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

## గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్ట్‌కు ఆర్థికసాయం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల మన తెలంగాణ విలేకరి రేణుకుంట్ల వెంకటేశ్వర్లు ఈనెల 11న గుండెపోటు మరణించిన విషయం విధితమే. కాగా మంగళవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మంచిర్యాల కమిటీ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటేశ్వర్లు కుటుంబానికి 34,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కమిటీ మృతుని కుటుంబానికి తోచిన విధంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని ఇచ్చిన పిలుపు మేరకు జర్నలిస్ట్ మిత్రులు 10 రోజులలో 34 500 ఆర్థిక సాయం అందించారని అన్నారు. ఇక ముందు కూడా కలం కార్మికులం అందరం ఐకమత్యంతో ఉండి ఒకరికి ఒకరం సాధక బాధకాల్లో పాలు పం చుకుందామని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఏఒక్క కలం కార్మికునికి కష్టం వచ్చినా అందరం కలిసి ఆదుకుంటామని, యూనియన్ జర్నలిస్ట్ లకు అండగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగిళి సంపత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజు హాజరై వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు 34, 500 రూపాయలను అందజేశారు. వారి వెంట స్థానిక నెన్నెల మండల రిపోర్టర్స్ ముజాఫరోద్దీన్, సుంకరి శ్రీనివాస్, జనంసాక్షి బెల్లంపల్లి ఆర్సీ హాజీపాష, తదితరులు పాల్గొన్నారు .

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

– ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పోషణ పక్షం వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన పోషకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమశాఖతో పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని చేపట్టిందని, పోషకాహార లోపం ఉన్న చిన్నారులను త్వరితగతిన గుర్తించి వారికి సరైన ఆహారం అందించాలని, ఇంటి వద్ద కూడా అదనంగా ఏయే ఆహారం ఎంత మోతాదుతో ఇవ్వాలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ఆరుగురు గర్భిణీలకు శ్రీమంతాలు, ఆరుగురు చిన్న పిల్లలకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం చేయించడం జరిగింది.– సూపర్ వైజర్లకు స్కూటీలు అందజేస్తాం: ఎమ్మెల్యే.. భూపాలపల్లి నియోజకవర్గంలోని ఐసిడిఎస్ సూపర్ వైజర్లకు తొందరలోనే స్కూటీలు అందజేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెప్పారు. ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో, దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ నియోజకవర్గంలోని సూపర్ వైజర్లకు



స్కూటీలు అందించేందుకు చొరవ తీసుకోవడం జరిగిందని, సూపర్ వైజర్లు అంగన్ వాడి సెంటర్లను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ, పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో రెండు రోజుల్లో సూపర్ వైజర్లకు స్కూటీలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి, ఇంచార్జి డిడబ్ల్యూఓ మల్లీశ్వరి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మహాదేవపూర్ సిడిపిఓ రాధిక, సూపర్ వైజర్లు వి.అరుణ, పి.అరుణ, జీ.రజిత, సునిత, రాజేశ్వరి, నాయకులు ముంజాల రవీందర్, అప్పం కిషన్, శిరుప అనిల్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాలలో సమత

## జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం





**తొర్రుర్22(టీజీ24):** స్థానిక తొర్రుర్ మండల కేంద్రంలో ని సమత జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో డివిజన్ ర్యాంకులు పొందారని కళాశాల కరెస్పాండ్ కోట రఘునాథ రెడ్డి, ప్రిన్సిపాల్ జంజిరాల.రవీందర్ తెలిపారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎం.పి.సి విభాగంలో 1000 మార్కులకి 935 మార్కులతో జె.కారుణ్య,929 మార్కులతో బి నందు,లు బై. పి.సి విభాగం లో బి. వర్షిత్ 902 మార్కులు పొందారని, ప్రథమ సంవత్సరం లో ఎం.పి.సి విభాగంలో 470 మార్కులు గాను 446 మార్కులతోడివిజన్ ప్రథమ స్థానం పొందిన యస్.అక్షయ,,బై. పి.సి విభాగంలో 440 మార్కులకు గాను 410 మార్కులు పొందిన జె. సహజ ని కళాశాల కరెస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి అభినందించి వారు మాట్లాడుతూ తొర్రుర్ లో ఎన్నో ప్రైవేట్ కళాశాల లు అంతరించి పోయిన అతి తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయిలో ఎంసెట్‌లాంటి కోర్సు లు అందుస్తున్నాము అని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జంజిరాల. రవీందర్, అధ్యాపకులు లోక్కుంట్ల వీరన్న, రవీందర్, రఘుపతి, యాకాంబరం,విశ్వాస్ రెడ్డి, నాగరబోయిన అశోక్,మురళి, సోమేశ్వర్,రామకృష్ణ, లక్ష్మన్,రమేష్ లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్

### పరీక్షలలో మెరుగైన ఫలితాలు

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మంచిర్యాల జిల్లా మెరుగైన ఫలితాలు సాధించిందని జిల్లా ఇంటర్మీడియట్ వి ద్యాధికారి కె. అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో జనరల్ 54.48 శాతంతో 26వ ర్యాంకు, ఒకేషనల్ 61.68 శాతంతో 14వ ర్యాంకు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 67.85 శాతంతో 21వ ర్యాంకు, ఒకేషనల్ 77.13 శాతంతో 9వ ర్యాంకు సాధించడం జరిగిందని తెలిపారు.



# అబ్బాయిపాలెం గ్రామంలో మెగా ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు**

**మరిపెడ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ఈనెల 24న, అబ్బాయిపాలెం గ్రామంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు కోరారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలలకు ఉచిత కంటి ఆపరేషన్ పై అవగాహన కల్పిస్తు క్యాంపియన్ చేస్తున్న సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరంకు సంబంధించిన ప్రచార ఆటోను ప్రారంభించి ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఈనెల 24న, గురువారం రోజున మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు




ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు జీరాక్స్ లు మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రోజు వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త అబ్బాయిపాలెం కోఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి , మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌లో అక్రమ వసూళ్ల దందాను అరికట్టాలి



మహదేవపూర్: కాళేశ్వరం: ఏప్రిల్ 22( జనంసాక్షి): ఇసుక రీచ్‌లో అక్రమ వసూళ్ల దందాను అరికట్టాలని బుధవారం రోజున మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో పత్రిక విలేకరుల సమక్షంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో తెలంగాణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ. ప్రభుత్వ నిబంధనాలను ఉల్లంఘించి ఇసుక క్వారీలలో అక్రమ వసూళ్ల దంద కొనసాగుతూనే ఉంది. ఒక్కో లారీకి సీరియల్ కు 1000,లోడింగ్ కు 500, జెసిబికి 300 ఇలా 1800 నుండి 2000 వరకు వసూలు చేస్తున్నారని రోజకు 700 నుండి 900 లారీలకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఇసుక మాఫీయ.తగ్గేదేలే అంటున్న ఎలికేశ్వరం 2, అంబట్ పల్లి1,2, మహాదేవపూర్ . ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి ఇసుక రీచ్ నిర్వాహకులు ఏ విధంగా గండి కొడుతున్నారో అధికారులు ఆరా తీశారు. అదనపు బకెట్, లోడింగ్ చార్జీల పేరుతో ఒక్కో లారీ కి ఐదు నుండి ఏడువేల రూపాయలు వసూలు చేసినట్టు అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి నివేదికను పంపించారు. దీంతో ప్రభుత్వ ఆదానికి భారీగా గండిపడుతుందని భావించిన సీఎం రేవంత్ రెడ్డి అదనపు బకెట్ దందా, లోడింగ్ చార్జి వసూళ్లను అరికట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పోలీస్ రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు మూకుమ్మడిగా తనిఖీలు నిర్వహించడంతో వసూళ్ల పర్వం కొన్ని రోజులు సద్దుమణిగింది. దీంతో అధికారులు కూడాఅటు వైపు వెళ్లడం ఆగిపోయింది. ఇదే అదునుగా భావించిన ఇసుక క్వారీ నిర్వాహకులు కొత్త దందాకు తెరలేపారు. సీరియల్ పేరుతో 700 రూపాయలు, లోడింగ్ చార్జి పేరుతో 500 రూపాయలను లారీ డ్రైవర్ల వద్ద నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే వారి లారీలను లోడింగ్ చేయకుండా ప్రక్కన పెట్టిస్తున్నారు. ఇసుక రీచ్ లలో నిఘా నేత్రాలను సైతం ఏర్పాటుచేసినప్పటికీ వసూళ్ల పర్వం మాత్రం ఆగడం లేదంటే ఇసుక మాఫియా ఎంతకు తెగించిందో అర్థం అవుతుంది. సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి కూడా ఇసుక రీచ్‌ల వైపు చూడడం లేదు మామూళ్లకు అలవాటు పడ్డ అధికారులు.ప్రభుత్వానికి ఆదాయం ఏమోగానీ.సామాన్యుడికి మాత్రం ఇసుక భారం తప్పడం లేదనే పీక కిరణ్ అన్నారు.

# చెట్లను నాటుదాం - భూమిని పరిరక్షించుకుందాం



వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 22(జనంసాక్షి):** భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కనీసం హాని కలిగించకుండా ఉందాం, అందుకోసం చెట్లను నాటండి అని కోరారు. భూమి పరిరక్షణ పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు. జీవి మనుగడకు భూమి, గాలి, నీరు ఎంతో అవసరం,ఇవి లోపించినపుడు జీవితం అస్తవ్యస్తమవుతుంది అని తెలిపారు. రోజురోజుకూ భూగోళంపై హరితధనం తగ్గిపోవడం, కొన్ని రకాల జీవరాశులు నశించి పోవడం వల్ల భూతాపం పెరుగుతూ వస్తుంది. భూతాపం పెరగడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని జీవరాశి మనుగడకు ముప్పు ఏర్పడుతుంది అని తెలిపారు. చెట్లను నాటడం, ప్లాస్టిక్ వాడకపోవడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని నీటి వృధాను అరికట్టడం ద్వారా కొంతమేరకైనా భూమిని రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తులు, ఉమ్మడి జిల్లాల న్యాయమూర్తులు, న్యాయవాదులు మొక్కలను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శులు ఏ.ప్రదీప్, క్షమా దేశ్ పాండే, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.సుధీర్, పులి.సత్యనారాయణ మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మెరిట్ స్కాలర్షిప్ పెంపు

**భూపాలపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** సింగరేణిలో మెరిట్ స్కాలర్ షిప్ రూ.10 వేల నుండి 16 వేలకు పెంపు , కనీస అర్హత 2 వేల ర్యాంకు నుండి 8 వేల ర్యాంకు వరకు అవకాశం ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం 22, 04.2025 ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్ తదితర కోర్సుల ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికుల, అధికారుల పిల్లలకు ఇప్పటివరకు ఇస్తున్న వార్షిక స్కాలర్ షిప్ మొత్తాన్ని 10 వేల నుండి 16 వేల రూపాయలకు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కనీస ర్యాంక్ 2000 లోపు నుండి 8000 లోపు వరకు పెంచినట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసింది. కార్మికుల పిల్లలను ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి, ప్రోత్సహించడానికి 1998లో ఈ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశ పెట్టారు. 2000 లోపు ర్యాంకు సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే దీనిని వర్తింపజేశారు. అన్ని ఏరియాల నుండి అర్హులు ఉండి దరఖాస్తులు స్వీకరించి, సదరు విద్యార్థి చదివే కోర్సు పూర్తయ్యేంతవరకు ఏడాదికి 6000 రూపాయలు చొప్పున స్కాలర్ షిప్ ను కంపెనీ ప్రతి ఏడాది అందిస్తూ వచ్చింది. స్కారల్ షిప్ మొత్తాన్ని పెంచాలని వచ్చిన విజ్ఞప్తి మేరకు 2010లో దీనిని 10 వేల రూపాయలకు పెంచారు. కాగా ఇటీవల గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో స్కాలర్షిప్ గా చెల్లించే మొత్తాన్ని రూ.10 నుండి రూ.16 వేలకు పెంచాలని, స్కాలర్షిప్ వర్తింపును కూడా 2000 ర్యాంకు లోపు నుండి 8000 ర్యాంకు లోపు వరకు పెంచాలని గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. దీనికి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. ఆయన ఆదేశం మేరకు సవరించిన స్కాలర్ షిప్ నకు సంబంధించిన సర్క్యులర్ ను డైరెక్టర్ పా జారీ చేశారు. ఈ ఉత్తర్వులు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వర్తిస్తుందని, ఈ మేరకు అన్ని ఏరియాల నుండి జూన్ 15 లోపు దరఖాస్తులు పంపించాలని డైరెక్టర్ పా వెల్లడించారు. ఎంసెట్ ప్రవేశ పరీక్షల్లో 8 వేల ర్యాంకు వరకు సాధించిన వారికి వారి కోర్సు పూర్తయ్యేంత వరకు ఏడాదికి 16,000 చొప్పున స్కాలర్ షిప్ గా సంస్థ చెల్లిస్తుందని, అలాగే జేఈఈ మెయిన్స్ (ఎన్.ఐ.టి), ఎయిమ్స్, బిట్ సాట్ (బిట్స్-పిలాని) లో ప్రవేశం పొందిన వారికి అత్యుత్తమ ర్యాంకు ఆధారంగా స్కాలర్ షిప్ ను వర్తింపజేయనున్నామని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుంది. అధికార ప్రతినిధి కావూరు మారుతి ప్రకటనలో తెలియజేశారు.

## సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి : మంత్రి సీతక్క



**మంగపేట ఏప్రిల్ 22(జనంసాక్షి):** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క. మంగళవారం మండల పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్క మండలంలోని 35 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సుమారు 35 లక్షల 4వేల 60 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి సీతక్క చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బద్రు నాయక్, డిప్యూటీ తహసిల్దార్ మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఏసుపాదం పాల్గొన్నారు.

## జే ఈఈ ఫలితాల్లో శ్రీ చైతన్య హ్యాట్రిక్ విజయం



**పాలకుర్తి/కాజీపేట్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** కాజీపేట లోని శ్రీ చైతన్య పాఠశాలలో జేఈఈ మెయిన్ ఫలితాల్లో హ్యాట్రిక్ సాధించి దేశ చరిత్రలో గొప్ప విద్యా సంస్థగా సొంతం చేసుకుంది, ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు ,తల్లి దండ్రుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అనితా రెడ్డి మాట్లాడుతూ జేఈఈ మెయిన్ 2024-2025 పేపర్ లో ఇంతటి బ్రహ్మాండమైన రిజల్ట్స్ సాధించడానికి కారణం శ్రీ చైతన్య హైదరాబాద్ జోన్ టీచింగ్ ప్రణాళికలు,ప్రమాణాలు ప్రత్యేక ప్రోగ్రామ్స్ తోనే ఇది సాధ్యం అయింది అన్నారు. 300 కి 300 మార్కులతో ఓపెన్ కేటగిరి లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ శ్రీ చైతన్య హైదరాబాద్ విద్యార్థిదే అని తెలిపారు. ఆలిండియా టాప్ 100 లోపు 10 ర్యాంకులు హైదరాబాద్ విద్యార్థులవే. హనుమకొండ నక్కలగుట్టలోని ఐపిఎల్, హనుమకొండ -1 బ్రాంచిల నుండి 14 మంది విద్యార్థులు ఈ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి టాప్ ర్యాంకులు సాధించారని, ఓపెన్ కేటగిరి లో ఆలిండియా టాప్ 500 లోపు 31 ర్యాంకులు శ్రీ చైతన్య హైదరాబాద్ విద్యార్థులవే. అన్నారు, వివిధ కేటగిరి లలో ఒక్క తెలంగాణ నుండే ఒక శ్రీ చైతన్య హైదరాబాద్ నుండే 100 లోపు 46 ఆలిండియా ర్యాంకులు వరుసగా మూడు సంవత్సరాలుగా జెఈఈ మెయిన్స్‌లలో 300 కి 300 మార్కులతో ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు సాధించి సెన్సేషనల్ హ్యాట్రిక్ రికార్డ్ ఘనత ఒక శ్రీ చైతన్య దే అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఛైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్, అకడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య , డిజిఎం చేతన్, ఎజిఎం రాజేశ్వర్ రెడ్డి,కో ఆర్డినేటర్లు శివ కోటేశ్వర్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ అనిత రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, డీన్ రాజా,సి ఇంచార్జ్ నాగేశ్వర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కనివిని ఎరుగని రీతిలో బీఆర్ఎస్ స్వర్ణోత్సవ సభ

**ఎల్కతుర్తి ఏప్రిల్ 22(జనంసాక్షి) :** ఎన్నికలు ఏదైనా బీఆర్ఎస్ దే విజయమని,అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పాపాలే బీఆర్ఎస్ కు దీవెనలుగా మారుతున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సారిక స్పష్టం చేశారు.మంగళవాం ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటి నెరవేర్చిడం లేదని మండిపడ్డారు.మార్పు జరుగుతుందని ఆశించి బంగారం లాంటి ఇంటి పార్టీ బీఆర్ఎస్ ని కాదని ఢిల్లీకి బానిస పార్టీని తెచ్చుకుంటే అన్ని ఎదురవుతున్నాయని ఆరోపించారు.ప్రజలు బాధపడుతున్నా రన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ గల్లంతు అవుతాయని సారిక స్పష్టం చేశారు. కనివిని ఎరుగని రీతిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను చేయడం జరుగుతుందని, సుమారు 15 లక్షలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్దమవుతున్నారని అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన తాడిచెర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు



**మల్హర్, ఏప్రిల్ 22(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల జూనియర్ కళాశాలలో చదివిన రామిడి చాందిని ఎంపిసి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితలలో 973మార్కులు సాధించి మండల్ టాపర్గా నిలిచింది. ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితలలో రామిడి చందన ఎంపీసీలో 456,రామిడి అనూష 456మార్కులు సాదించారు. తాడిచర్ల ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు అందరు ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉంది అని కళాశాల ప్రిన్సిపాల్ ఉమ మహేశ్వరి తెలిపారు. మండల టాపర్గా నిలిచిన రామిడి చాందినిని మాజీ ఎంపిపి మలహాల్ రావు, కాంగ్రెస్ నాయకులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, సినియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ రావు, అర్ని ఉదయ్తో పాటు పంచాయతీ కారోబార్ ఎండి పాల్గొన్నారు.

## ఐటీ శాఖ మంత్రి ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**మహదేవపూర్ :ఏప్రిల్ 22 (జనంసాక్షి):** పలిమెల గ్రామానికి చెందిన జనగామ కవిత.అనారోగ్యతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు రాష్ట్రఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు సమాచారం తెలుపగా సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి 2 లక్షల రూపాయల ను వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసిని మంజూరు చేసినారు. మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు మంగళవారం రోజున హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోవారి కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. చికిత్స కోసం ఈ పేద కుటుంబానికి రెండు లక్షల ఎల్ఓసిని అందజేసినందుకు వారి కుటుంబసభ్యులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయింది



**శాయంపేట, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయిందని అన్నారు. మండలంలోని గోవిందాపూర్, పెద్ద కోడేపాక, జోగంపల్లి, మైలారం, శాయంపేట, ఆరేపల్లి గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తుత్తి మాటలతో నటిస్తున్నదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయిందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని గ్రామ సభలు పెట్టి లిస్టు చదివి వినిపించడం తప్ప ఒక్కటి ఇవ్వలేదని ఆరోపించారు. ఇస్తామని చెప్పి నటించడం తప్ప ఇచ్చేది లేదని అన్నారు. ప్రభుత్వం వద్ద ఖజానా లేదని ముఖ్యమంత్రి స్వయంగా చెప్తున్నాడని అన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామాలలో కాంగ్రెస్ సోల్లె పంచాయతీలు చేస్తున్నారని అన్నారు. చివరికి పోలీస్ స్టేషన్లో కూడా పంచాయతీలు చేస్తూ ఏజెంట్లుగా మారుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదని అన్నారు. త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేసీఆర్ నిజమైన తెలంగాణ సంరక్షకుడు అని అన్నారు. ఆయన ఉన్నప్పుడు రాష్ట్రం శస్య శ్యామలంగా ఉందని అన్నారు. భారతదేశంలో నెంబర్ వన్ గా నిలిచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీడియా వాళ్లను కూడా బెదిరిస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆక్రమించుకున్న భూమిని పరిశీలిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 22(జనంసాక్షి):** దళితుడి భూమిని ఆక్రమించుకొని పట్టా చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జి, ఎంఎస్ పిరాష్ట్ర నేత, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులో దళిత కుటుంబానికి చెందిన కొమ్ము ఎల్లయ్య తన భూమి ఆక్రమణకు గురైన విషయంపై ఎమ్మార్పీఎస్ నాయకులను ఆశ్రయించగా ఆక్రమణకు గురైన భూమి వద్దకు ఎమ్మార్పీఎస్ బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 50 సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 133/91 లో గల ప్రభుత్వ భూమి 3 ఎకరాల వ్యవసాయ భూమిని కొమ్ము ఎల్లయ్యకు ప్రభుత్వం నిరుపేద కుటుంబంగా గుర్తించి అసైన్డ్ భూమిని ఇవ్వడం జరిగింది.ఆ భూమిలో ఎల్లయ్య తండ్రి అయిలయ్య సేద్యం చేసుకుంటూ ఉండేవాడు. ఆయన తదనంతరం అతని కుమారుడు ఎల్లయ్య కూడా సేద్యం చేసేవాడు. గ్రామంలో ఆర్థిక సమస్యల రీత్యా పక్కనే ఉన్న నెక్కొండ గ్రామంలో కిరాయికి ఉండుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తూ సేద్యం చేసేవాడు.ఆ తరువాత ఆర్థిక సమస్యలు తలెత్తడం వల్ల భూమిపై వ్యవసాయ పెట్టుబడి పెట్టలేకపోయాడు. తద్వారా భూమి సాగు చేయలేకపోయాడు. ఇట్టి భూమి పక్కన ఉన్న భూమి యజమాని అదే గ్రామానికి చెందిన బిల్లా ఇంద్రసేనారెడ్డి అనే వ్యక్తి అతని ఆర్థిక స్థితి గతులను అతని నిరక్షరాస్యతను



ఆసరా చేసుకొని పక్కనే ఉన్న భూమిని చూపుతూ అధికారులను తప్పు దోవ పట్టించి ఇట్టి భూమిని ఆక్రమించుకొని అక్రమంగా పట్టా చేసుకున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వ రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని లేని యెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరేపెల్లి బాబు మాదిగ, రాష్ట్ర నాయకులు మైసీ శోభన్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, అల్వాల రాజు, అల్వాల శేఖర్, చిలపాక బాబు, చిలపాక శ్రీకాంత్, నేలమారి నాగరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేత




**నస్పూర్, ఏప్రిల్ 22, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ లు,వివిధ డిపార్ట్మెంట్లలో మంగళవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయా గనుల మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్ లకి వినతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి,ఏరియా వైస్ ప్రెసిడెంట్ పెట్టం లక్ష్మణ్ మాట్లాడారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలన్నారు.బొగ్గు గనుల వేలం లో సింగరేణి సంస్థ పాల్గొంటే భవిష్యత్తులో సంస్థ ఉనికికే ప్రమాదం సంభవించవచ్చని తెలిపారు. సంస్థ పరిరక్షణకు,సంక్షేమానికి విస్తృతమైన చర్యలు తీసుకోవాలన్నారు.సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలన్నారు.రామగుండం,కొత్తగూడెం, బెల్లంపల్లి డివిజన్లలో కార్మికుల కుటుంబాలకు మెరుగైన రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాలలో టీబీజీకేఎస్ కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, జాయింట్ సెక్రటరీ పానుగంటి సత్తయ్య,సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి,కేంద్ర కార్యవర్గ సభ్యులు ఎండీలాల,ముత్యాల రమేష్,గోనె స్వామి,గోపి నాయక్, మాజీ జనరల్ సెక్రటరీ పెద్దపల్లి కోటిలింగం, నాయకులు మారం శ్రీనివాస్, ఉత్తేజ్ రెడ్డి,భాస్కర్, వెంకట్ రెడ్డి,దుర్గం రవికుమార్, పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి



**భూపాలపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి వివరాల్లోకి వెళితే భూపాలపల్లిలోని మోరంచపల్లి గ్రామానికి చెందిన బొద్ది రెడ్డి వాసు తండ్రి రాజిరెడ్డి, వయసు :41 సంవత్సరాలు ,కులం :రెడ్డి అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉరి పెట్టుకొని చనిపోయినాడు అని తన అన్న బొద్దిరెడ్డి సందీప్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగినది అని భూపాలపల్లి పట్టణ సిఐ నరేష్ కుమార్ ప్రకటనలో తెలిపినారు.

## ఇంటర్ ఫలితాల్లో కాటారం కేజీబీవీ టాప్

**కాటారం,ఏప్రిల్22 (జనంసాక్షి):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో కాటారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు టాపర్లుగా నిలిచారు.



ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపునకు చెందిన ఇరువురు విద్యార్థులు వరుసగా వి అశ్విత 455, పిమల్లికా 431 మార్కులు కైవసం చేసుకున్నారు. అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలి తాల్లో ఎంపీసీ గ్రూపునకు చెందినడి అం జలి 844 మార్కులు సంపాదించుకోగా, బైపిసి గ్రూపునకు చెందిన కే సంధ్య 801 మార్కులు కైవసం చేసుకుని టాపర్లుగా నిలిచారని కేజీబీవీ ప్రత్యేక అధికారిని చల్ల సునీత తెలిపారు. కేజీబీవీ విద్యార్థుల విజ యకేతనం పట్ల విద్యార్థుల వ్యక్తం చేశారు.

## విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలి

### – జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ పరిదిలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి మీరు ప్రభుత్వంలో భాగస్వాములని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని, సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని అదే ఉద్యోగి జీవితానికి ఆశీర్వాదమని అన్నారు. నియామక పత్రాలు తీసుకున్న వారిలో ఎం.రమేష్ ను మహాదేవపూర్



మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి, డి.శ్రీవాణిని చిట్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి కేటాయించారు. ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహ ణాధికారి, అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) ఎల్.విజయలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం, ఏప్రిల్ 22 ( జనం సాక్షి ):** మండలంలోని చెల్పూర్ ప్రాథమికొన్నత పాఠశాల, గణపురం మండలంకేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో జరిగిన పాఠశాలల వార్షికోత్సవ వేడుకల్లో మంగళవారం భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.విద్యార్థుల నృత్యాలు, కోలాటాలు చాలా ఆకర్షించాయి. ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులతోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన



సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు.చదవుతో పాటు ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరారు.విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని అన్నారు.చెల్పూర్ పాఠశాలలో వాష్ రూమ్స్ మరియు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు టెంకాయ కొట్టి ఇట్టి నిర్మాణ పనులను ప్రారంభించాలని చెప్పారు. ఘనపూర్ మండలం మోడల్ పాఠశాలలో డైనింగ్ హాల్, సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉపాధ్యాయులను శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ,ఎంపీడీవో యల్ భాస్కర్, మండల విద్యాశాఖ అధికారి ఊరుకొండ ఉప్పలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, చే ల్పూర్ పిఏసిఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీడిది నేని అశోక్, మాజీ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు , విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహనా సదస్సు

**దస్తూరాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ను మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకు ఉన్న ధరణి స్థానం లో భూ భారతి చట్టం అమలులోకి తీసుకుని వచ్చారని తెలిపారు. భూమి కి సంబందించిన రికార్డులలో తప్పుల సవరణకు ఈ చట్టం అవకాశం కల్పిస్తుందని, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చెయ్యడానికి ముందు భూమి సర్వే నిర్వహించి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తు లా పరిష్కారం ఉంటుందని అన్నారు. భూమి హక్కులు ఏవిదంగా సంక్రమించిన, మ్యూటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చని తెలిపారు. పట్టా పాస్ పుస్తకం లో భూమి పటం ముద్రించి ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు. భూమి సమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పిలు వ్యవస్థ ఉందని తెలిపారు. భూమికి సంబధించినటువంటి భూ ఆధార్ కార్డుల జారీ ఉంటుంది అని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని తెలిపారు. ఒకవేళ మోసపూరితంగా భూమి హక్కుల రికార్డులను మార్చి ఎవరైనా ప్రభుత్వ భూధాన్,అసైన్డ్, ఎండోమెంట్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉంటుందని తెలిపారు. రికార్డులలో తప్పుల సవరణ



గురించి కూడా అవగాహన కల్పించారు. రికార్డులలో తప్పులు ఏమైనా ఉన్నట్టయితే స్థానిక తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేయవలసిందిగా కోరారు, ఒకవేళ తహసిల్దార్ చేయనట్లయితే ఆర్డీవోకు అప్పీల్ చేసుకోవాలని కోరారు. అక్కడ కూడా న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ కి అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కలిగిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవలని కోరారు. కార్యక్రమం లో భాగంగా రైతులకు అవకాశం కల్పించగా వారు మాట్లాడుతూ గోడిసర్యాల గ్రామానికి బస్, రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే దేవునిగూడెం గ్రామస్తులు మాట్లాడుతూ ఊరికి సంబందించిన గుడి నిర్మాణానికి కావాల్సిన భూమిని ఫారెస్ట్ నుండి ఇప్పించాలని వినతి పత్రం అందచేశారు. అకొండపేట గ్రామ సరిహద్దు లలో గల 470 సర్వే నెంబర్ గల భూమి రిజిస్ట్రేషన్ పరిష్కారం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## హరిహర క్షేత్రంలో ఘనంగా సామూహిక శ్రీ దత్త అనఘవ్రతం

**నిర్మల్ రూరల్, ఏప్రిల్ 22(జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలోని హరిహర క్షేత్రంలో మంగళవారం అవధూత దత్త పీఠాధిపతి సచ్చిదానంద స్వామీజీ,ఉత్తర పీఠాధిపతి శ్రీ శ్రీ విజయనంద తీర్థ స్వామీజీ దివ్య ఆశీస్సులతో సామూహిక శ్రీ దత్త అనఘవ్రతాన్ని పూజారులు వేణుగోపాల శర్మ కర కమలములచే ఘనంగా నిర్వహించారు.ఈ వ్రతాన్ని తిలకించడానికి పట్టణ,పరిసరాల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.కన్నుల విందుగా ఈ కార్యక్రమం కొనసాగింది.అనంతరం భక్తులకు ఆలయ ధర్మకర్త లుఅల్లోల వినోద,మురళీధర్ రెడ్డి భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వాములు మూర్తి, దేవేందర్ రెడ్డి,సంతోష్,యువరాజ్, కోశాధికారి వేణుగోపాల్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్

**మహా ముత్తారం ఏప్రిల్ 22 (జనం సాక్షి) :** నాటు సారాయి నిర్ములనకై ప్రత్యేక డ్రైవ్లో భాగంగా ప్రోహిబిషన్ మరియు ఎక్సజ్ స్టేషన్ , కాటారం పరిధిలో నాటు సారాయి నిర్ములనకై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా, శ్రీ కమలాసన్ రెడ్డి, డైరెక్టర్ అఫ్ ఎన్ఫోర్స్మెంట్, శ్రీ అంజన్ రావు, డిప్యూటీ కమీషనర్ అఫ్ వరంగల్ వి.శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సజ్, భూపాలపల్లి వారి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, భూపాలపల్లి సంయుక్తంగా మహాముత్తారం గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మంగళవారం మండలంలోని



యత్నరాం, సింగంపల్లి, ముకనూర్ మరియు బోర్లాగూడెం గ్రామాలలో నాటు సారాయి తయారీ స్థావారాలపై దాడులు నిర్వహించి 4 కేసులు నమోదు చేసి, ఐదు మంది నిందితులను అరెస్ట్ చేసి 24 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని 1000 లీటర్ల చక్కర పానకంను ధ్వంసం చేయడం జరిగింది. సంబంధిత శాఖ వారు తెలిపారు. తదుపరి నాటు సారాయి అనర్థాలపై అవగాహనా కలిగించి, వాటిని తయారు చేసినా, కలిగి వున్నా, రవాణా చేసిన, అమ్మిన చట్టం ప్రకారం కఠిన చర్యలు వుంటాయని తెలిపారు.ఈ దాడులలో పాల్గొన్న అధికారులు బాదావత్ కిష్టయ్య, ఇన్స్పెక్టర్, కాటారం, రాజా సమ్మయ్య, ఇన్స్పెక్టర్, డీటీఫ్, భూపాలపల్లిమరియు కానిస్టేబుల్ : వెంకట రాజు, కోటేశ్వర్, విమల, సునిల్ పాల్గొన్నారు.



## రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలి

**పాలకుర్తి ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాక్షస పాలనపై బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభకు గులాబీ సైనికులు కదం తొక్కి కదలి వచ్చి గులాబీ జెండా రజితోత్సవ సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు అన్నారు, మంగళవారం మండలం లోని గూడూరు, ఈరవెన్ను, తొరూర్, బమ్మెర గ్రామాలలో పార్టీ నాయకులతో రజతోత్సవం, బహిరంగ సభ సన్నాక సమావేశం నిర్వహించి, బహిరంగ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పాలనలో పాలకుర్తిని అభివృద్ధికి నోచుకోని పాలకుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రపంచానికి చాటి చెప్పిన అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి దయాకర్ రావు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత అమలు కాని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పాలకుర్తి అభివృద్ధి శూన్యంగా మారిందని ఆరోపించారు, ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చే పాలకుర్తి గులాబీ సైన్యాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు ముస్కు రాంబాబు,బొబ్బల అశోక్ రెడ్డి, దార శంకరయ్య, మాచర్ల ఎల్లయ్య, గుగ్గిళ్ళ యాకయ్య, బానోత్ మహేందర్ నాయక్, దొంతమల్ల గణేష్, కమ్మగాని నాగన్న, పులి ఐలోని, చేరిపెల్లి విజయ్ కుమార్,చిలువేరు పెంటయ్య, ఏనుగుల రామ్ రెడ్డి, మడిపల్లి కౌసల్య సోమయ్య, చిదురాల ధనంజయ్, లొంక మల్లేష్, బత్తిని గోపాల్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సన్నాహక సమావేశం

**పెద్దవంగర ఏప్రిల్ 22(జనం సాక్షి) :** మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం చేయుటకు క సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య శర్మ మాట్లాడుతూ . ఈనెల 27న జరగబోయే సభను విజయవంతం చేయాలని భారీ సంఖ్యలో తరలిరావాలని పార్టీ శెషుల కోరారు . ఈ కార్యక్రమంలో పార్టీమండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్ తాజా మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ కుమార్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ వి లక్ష్మి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మల విజయ శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ శ్రీరాం పురుషోత్తం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంపాక నారాయణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్ మాజీ వార్డు సభ్యులు ఏదునూరి సమ్మయ్య చిలుక రజిత బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు అన్నపురం రాజు బిఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయకులు ఎదునూరి లక్ష్మయ్య గ్రామ యూత్ ప్రధాన కార్యదర్శి జలగం మల్లేష్ బిఆర్ఎస్ గ్రామ నాయకులు గద్దల వెంకన్న ఎదునూరి ఉపేందర్ నిమ్మల నివాస్ రాయరపు స్వామి ఎదునూరి మహేష్ మహమ్మద్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు

